క్లుప్తంగా

సమ్మెపై ప్రభుత్వ మొండి వైఖరి వీడాలి



సంఘీభావం తెలుపుతున్న సాబీర్‌పాషా

సూపర్‌బజార్(కొత్తగూడెం): సమస్యల పరిష్కారం కోసం మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెపై ప్రభుత్వ మొండివైఖరి విడనాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా డిమాండ్ చేశారు. సోమవారం సమ్మె శిబిరాలను సందర్శించి సంఘీభావం తెలిపారు. చట్టబద్ధ హక్కులు కల్పించాలని కోరారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించక పోతే ఉద్యమాలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, గోనె సురేశ్, నయిమ్‌ఖురేషి, గోనె మణి, సత్తెనపల్లి విజయలక్ష్మి, మంగ, ప్రభావతి, లక్ష్మి, రాధ, సరోజ, రూప, సరోజిని, ప్రమీల, సుశీల, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను కాపాడాలి



ర్యాలీ నిర్వహిస్తున్న వైల్డ్‌లైఫ్ సిబ్బంది

పాల్వంచరూరల్: వనాలను పెంచుతూ వన్యప్రాణులను రక్షించాలని యానంబైల్ రేంజర్ శ్రీనివాసరావు కోరారు. మండలంలోని యానంబైల్ రేంజ్ పరిధి కిన్నెరసాని డీర్‌పార్కువద్ద నుంచి వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా వైల్డ్‌లైఫ్ అధ్వర్యంలో సోమవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అడవిలో స్వేచ్ఛగా సంచరించే వన్యప్రాణులను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఎఫ్‌బీఓ రవికుమార్, వైల్డ్‌లైఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ మారిన వారికి టికెట్ ఇవ్వొద్దు



మాట్లాడుతున్న మంగీలాల్‌నాయక్

టేకులపల్లి: ఇల్లెందు నియోజకవర్గంలో పార్టీ మారిన వారికి, నియోజకర్గంతో సంబంధం లేని వారికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వొద్దని టీపీసీసీ కార్యదర్శి భూక్య మంగీలాల్‌నాయక్, సీనియర్ నేత భూక్యధళ్‌సింగ్‌నాయక్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇల్లెందు టికెట్ కోసం అధిక సంఖ్యలో 38 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఇందులో నియోజకవర్గానికి సంబంధం లేని వారు కూడా ఉన్నారని, పార్టీ కోసం పనిచేసిన వారికే టికెట్ ఇవ్వాలని కోరారు. ఏపీలో చంద్రబాబుకు పట్టిన గతి తెలంగాణలో కేసీఆర్ కుటుంబానికి పడుతుందని హెచ్చరించారు. సమావేశంలో భూక్య దేవానాయక్, ఆకారపు స్వప్న, భూక్య చంద్రకళ, ఆంగోత్ దామోదర్, రాసమల్ల నర్సయ్య, ఈసం ప్రసాద్, లక్‌పతి, భూక్య రవీందర్‌సింగ్, ధర్మా, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఇల్లెందు: తెలంగాణకు గిరిజన యూనివర్సిటీ మంజూరు చేయడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చ్రితపటానికి బీజేపీ నేతలు పాలాభిషేకం చేశారు. సోమవారం ఇల్లెందులో కార్యక్రమంలో బీజేపీ జిల్లా సమన్వయకర్త నాళ్ల సోమసుందర్ మాట్లాడుతూ కేంద్రం యూనివర్సిటీ మంజూరు చేసినా రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించకుడా తాత్సారం చేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో బలగానీ గోపీకృష్ణ, మురళీకృష్ణ, రజత్‌కుమార్, కుర్సం సీతారాములు, హంటర్ సతీశ్, సాగర్, ముక్తి రాజు, కొడెం వెంకటేశ్వర్లు, వీరస్వామి పాల్గొన్నారు.

జూలూరుపాడులో..

జూలూరుపాడు: ములుగు జిల్లాలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని రూ.900 కోట్లతో సమ్మక్క - సారలమ్మ పేరిట ఏర్పాటు చేయనున్నట్లు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించడంపై సోమవారం జూలూరుపాడులో ఆయన చిత్రపటానికి ఆదివాసీలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ వైరా నియోజకవర్గ నాయకుడు తెల్లం నరసింహారావుదొర మాట్లాడారు. కార్యక్రమంలో బచ్చల లక్ష్మయ్య, తెల్లం మహేశ్, ప్రసాద్, వీరభద్రం, ముక్తి వెంకటేశ్వర్లు, కట్రం రామయ్య, శ్రీకాంత్, రాజేశ్, వెలగల వెంకటేశ్వర్లు, తెల్లం పాపారావు పాల్గొన్నారు.

గాంధీకి ఘన నివాళి

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని సోమవారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, పలు సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంధర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో శాంతియుత మార్గం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు బాపూజీ అని కొనియాడారు. అహింస, శాంతి, సత్యాగ్రహం అయుధాలుగా చేసుకొని దేశం కోసం చివరి వరకు నిరాడంబర జీవితాన్ని గడిపారని గుర్తు చేసుకున్నారు. కాగా, నిరసనలో భాగంగా ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతోపాటు పలువురు గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు వినతి పత్రాలు అందించారు.

-సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందు: జైలు ఆవరణలో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్జి కీర్తిచంద్రికరెడ్డి



చుంచుపల్లి: కొత్తగూడెం ఆర్టీసీ బస్ డిపోలో..



ఇల్లెందు: నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య



ఇల్లెందురూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



సుజాతనగర్: గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న అంగన్‌వాడీలు



పాల్వంచరూరల్: కిన్నెరసాని డీర్ పార్కులో నివాళులర్పిస్తున్న రేంజర్ శ్రీనివాసరావు



సింగరేణి(కొత్తగూడెం): గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



జూలూరుపాడు: గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు, ఆశాకార్యకర్తలు



టేకులపల్లి: గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఆశా కార్యకర్తలు



కొత్తగూడెంఅర్బన్: నివాళులర్పిస్తున్న గాంధీ పథం ఆర్గనైజేషన్ సభ్యులు



చుంచుపల్లి: జెడ్పీ కార్యాలయంలో..



కొత్తగూడెంరూరల్: కాంగ్రెస్ కార్యాలయంలో..



పాల్వంచ: నివాళులర్పిస్తున్న ఎడవల్లి కృష్ణ



కొత్తగూడెంఅర్బన్: నిర్భయ ఆర్గనైజేషన్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న సభ్యులు



ఇల్లెందు: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ



పాల్వంచ: 142 యూనియన్ కార్యాలయంలో..

నిర్వాసితులకు నేడు ఇంటి పట్టాల పంపిణీ

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం, రుద్రంపూర్ ఏరియాల్లో ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు మంగళవారం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ చేస్తారని తహసల్దార్ పుల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చుంచుపల్లి మండల పరిధిలో వెంకటేశ్‌ఖని ఓపెన్ కాస్ట్ ఏర్పాటు కోసం మాయబజార్, వనమానగర్, ఎస్‌ఆర్‌టీ క్వార్టర్లలో ఇళ్లు కోల్పోయిన ఆక్రమిత నిర్వాసితులు, కొత్తగూడెం పట్టణ పరిధిలోని రైల్వే స్థల నిర్వాసితులకు సర్వే నంబర్ 143లోని ప్రభుత్వ భూమిని పంపిణీ చేస్తారని వెల్లడించారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ఇల్లెందురూరల్: మండలంలోని చల్లసముద్రం గ్రామ పంచాయతీ విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో సోమవారం హహాత్మాగాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతపై విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాంటెండెంట్ తుమ్మలపల్లి ప్రసాద్, ప్రిన్సిపాల్ తుమ్మలపల్లి రమాదేవి, ఉపాధ్యాయులు ఆనంద్, రామారావు, సురేశ్, లహరిప్రియ, ఫర్జానా, సువానా, భవానీ, ఆశాజ్యోతి, కీర్తనసుధ, సాల్మా, రిబ్కామణి, చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో బీఎస్పీ ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

ఇల్లెందురూరల్: మండలంలోని కొమరారం గ్రామంలో గడపగడపకూ బీఎస్పీ.. ప్రగతిభవన్‌కు ఆర్‌ఎస్పీ నినాదంతో బీఎస్పీ కార్యకర్తలు సోమవారం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. రాష్ట్రంలో బీఎస్పీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాదావత్ ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ.. బహుజనులకు రాజ్యాధికారం రావాలన్న ఏకైక లక్ష్యంతో బీఎస్పీ పనిచేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కాంతారావు, శ్రీనివాసరావు, కాంపాటి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు



చుంచుపల్లి: మాట్లాడుతున్న ఎంపీపీ శాంతి

చుంచుపల్లి: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం చుంచుపల్లి మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో అధికారులు ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీపీ బాదావత్ శాంతి ఎస్.నగర్, విద్యానగర్‌కాలనీ, రామాంజనేయకాలనీ, నందాతండా, బాబూక్యాంపు గ్రామసభలకు హాజరయ్యారు. సభల్లో ప్రధానంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఉద్దేశం, కూలీలకు ఉపాధి కల్పించే విధానం, అందుతున్న ప్రయోజనాల గురించి చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మందా మంగమ్మ, ఎంపీఓ గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు భూమిక, వెంకటేశ్వర్లు, బాబూరావు, జర్పుల రవి, అజ్మీరా ఇందిర పాల్గొన్నారు.

ఇల్లెందు మండలంలో..

ఇల్లెందురూరల్: మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకంపై సోమవారం గ్రామసభలు నిర్వహించారు. సర్పంచ్‌ల అధ్యక్షతన ఏర్పాటైన గ్రామసభల్లో వార్డుల వారీగా ప్రజలు, వార్డు సభ్యుల సూచన మేరకు పనులను ఎంపిక చేసి నమోదు చేసుకున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరయ్యే నిధులను ఖర్చు చేసుకునేందుకు గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించామని తెలిపారు.

జూలూరుపాడులో..

జూలూరుపాడు: స్వచ్ఛత ఈసేవ-2023 కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రత, సీజనల్ వ్యాధులతోపాటు ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు.

టీబీజీకేఎస్ కృషితోనే..

ఇల్లెందు: డీపీఈలో వచ్చిన వివాదంతో కోలిండియాలో కోర్టు తీర్పు కారణంగా జూన్ నుంచి ఇస్తున్న 11వ వేతనాలు సెప్టెంబర్‌లో నిలిపివేశారని, సింగరేణిలో నిలిపివేయకుండా టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలు కె.కవిత, నాయకులు వెంకట్రావు, మిర్యాల రాజిరెడ్డి, కెంగెర్ల మల్లయ్య కృషి చేశారని ఇల్లెందు ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ తెలిపారు. సోమవారం ఆయన ఇల్లెందులో మాట్లాడుతూ సింగరేణి చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ బలరాంతో చర్చించి వేతనాలు యథావిధిగా చెల్లించేలా ఏర్పాటు చేశారని తెలిపారు.

టీడీపీ నాయకుల దీక్ష

ఇల్లెందు: టీడీపీ అధ్యక్షుడు ఎన్.చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా ఆ పార్టీ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ఇల్లెందులో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో రాజునాయక్, ముద్రగడ వంశీ, చాందావత్ రమేశ్‌బాబు, రాజేందర్‌గౌడ్, కోటేశ్వరరావు, శ్రీహరి, లక్ష్మణ్, సత్యనారాయణ, వేద్రాద్రి, శ్యామ్, సల్మాన్‌రాజ్, పాల్గొన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి



కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ వినయ్‌కుమార్

పాల్వంచ: రౌడీ షీటర్లు సత్ర్పవర్తనతో మెలగాలని పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో ప్రతి రౌడీషీటర్‌పై నిఘా ఉంటుందన్నారు. సివిల్, క్రిమినల్ పంచాయతీలకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనవద్దని, భూతగాదాల్లో సెటిల్‌మెంట్లు చేస్తే సహించేది లేదని, ఏ ఇతర కేసులు నమోదైనా పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ బి.రాము తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఇంటింటి జ్వర సర్వే



రక్తనమూనా సేకరిస్తున్న ఏఎన్‌ఎం సుశీల

జూలూరుపాడు: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం వైద్య సిబ్బంది గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహించారు. గ్రామాల్లోని ప్రజలు విషజ్వరాల బారిన పడుతుండటంతో అప్రమత్తమైన స్థానిక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేశ్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే చేపట్టారు. జ్వరపీడితుల నుంచి రక్తనమూనాలు సేకరించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సీహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, హెచ్‌ఎస్ రత్నకుమార్, హెచ్‌వీలు సుభద్రమ్మ, రాధిక, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఏఎన్‌ఎంలు రాజమ్మ, తార, పార్వతి, రీనా, రాణి, మంగమ్మ, సుజాత, ఝాన్సీరాణి, జీజ, ఆదిలక్ష్మి, అనూష, నాగలక్ష్మి, సావిత్రి, సుశీల, పరమేశ్వరి పాల్గొన్నారు.

పంట రక్షణకు కుక్కలే దిక్కు..

- పంటలకు కోతుల బెడద
- రక్షణకు కాపలాగా పెంపుడు కుక్కలు
- పడరాని పాట్లు పడుతున్న రైతులు




మొక్కజొన్న పంట రక్షణకు కుక్కతో కాపలా ఉన్న రైతు

ఇల్లెందు: కోతుల బెడదతో ఇప్పుడు వ్యవసాయం చేయడం కష్టంగా మారింది. ఏ పంట వేసినా కోతులు లూటీ చేస్తున్నాయి. కోతులు తినని పంటలను సాగు చేయాల్సిన దుస్థితి రైతులకు ఏర్పడింది. ప్రస్తుత తరుణంలో రైతులు విరివిగా సాగు చేసిన మొక్క జొన్నకు వానర సైన్యం బెడద తీవ్రమైంది. అడివికి సమీపంలో ఉన్న చేన్లు అయితే ఆ బెడద చెప్పలేకుండా ఉంది. 24 గంటలూ కాపలా కాయాల్సి వస్తోంది. పగలు కోతులు, రాత్రి అడివి పందులు, జంతువులు, పశువులు, గేదెల నుంచి పంటలను కాపాడుకోవడం అత్యంత కష్టంగా మారింది. ఇల్లెందు ఏరియాలో సుమారు 50 వేల ఎకరాల వరకు మొక్కజొన్న సాగులో ఉంది. పోడు భూముల్లో కొండలు, గుట్టలు ఉన్న ప్రాంతాల్లో మొక్కజొన్న విరివిగా సాగులో ఉంది. పలు రకాల ప్రయత్నాలు చేసి రైతులు పంటలను కాపాడుకుంటున్నారు.

అప్రమత్తం చేస్తూ..

మొక్కజొన్న చేన్ల వద్ద రైతులు మంచె కట్టి.. అక్కడ తమ పెంపుడు కుక్కను కాపలాగా ఉంచుతున్నారు. ప్రతి చేను వద్ద ఓ మంచె.. ఆ మంచె కింద ఓ కుక్క దర్శనమిస్తున్నాయి. ఈ కుక్కలే పంటలను కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. కోతులు చేను వైపు వచ్చినట్లు గ్రహించడమే ఆలస్యం అరుస్తూ యజమానిని అప్రమత్తం చేస్తున్నాయి. యజమానులు కుక్కను పట్టుకుని కోతుల వెంటపడి తరుముతున్నారు. కుక్కను చూస్తే చాలు కోతులు సైతం పరుగుతీస్తున్నాయి. వీటికి మూడు పూటల ఆహారం, నీరు అందిస్తున్నారు. అనారోగ్యం బారిన పడకుంటా మందులు వేస్తున్నారు. రొంపేడు, కొమురారం, పోలారం, మర్రిగూడెం, కాచనపల్లి, మామకన్ను, తూరుబాక, నడిమిగూడెం, మోదుగులగూడెం, ముత్తాపురం, పడుగోనిగూడెం, వేపలగడ్డ, పోతిరెడ్డిగూడెం, జగ్గాయిగూడెంలలో రోడ్డు వెంట ఉన్న పంట చేన్ల వద్ద కుక్కలతో కాపలా కాస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.

రోజుకు మూడు పూటలా ఆహారం..



కోతుల నుంచి కాపాడుకునేందుకు రూ.10 వేలు పెట్టి జర్మన్ షెపర్డ్ కుక్కను కొన్నాం. చేను వద్ద కట్టి ఉంచి చేనులో పని చేసుకుంటాం. ఏ చిన్న శబ్దం అయినా గ్రహిస్తుంది. గట్టిగా అరిచి మాకు తెలియజేస్తుంది. దానికి రోజుకు మూడు పూటలా ఆహారం, నీరు అందిస్తే చాలు ఇక డోకా ఉండదు.

-బానోతు సునీత, కొమురారం

పంటలు మిగులుతున్నాయి...



అడివికి దగ్గరగా ఉన్న చేన్లను కాపాడుకునేందుకు రాత్రి, పగలు కాపలా ఉండాలి. అయితే ఒక్కరు ఇంటి వద్ద ఉంటే ఒక్కరు చేను వద్ద ఉండాలి. చేను వద్ద ఉండాలంటే కోతులను కొట్టాలి. కుక్కలను పెట్టుకోవడం వల్ల చిన్న శబ్దం వచ్చినా వెంటనే లేపుతుంది. కుక్కల వల్లే పంటలు మిగులుతున్నాయి.

-అంగోతు సీత్య, పోలారం

కాంగ్రెస్ పథకాలతో పేదలకు మేలు



ఇల్లెందురూరల్: ప్రచారం చేస్తున్న కనకయ్య



పాల్వంచరూరల్: మాట్లాడుతున్న ఎడవల్లి కృష్ణ

ఇల్లెందురూరల్: కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదలకు మేలు చేశాయని, అదే స్ఫూర్తితో నేడు మరింత మేలు చేకూర్చేలా పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రకటించిందని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య గుర్తుచేశారు. మండలంలోని సీఎస్పీబస్తీ గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రామన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ అమలు చేయబోయే సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించడంతోపాటు ప్రత్యేకంగా ముద్రించిన బ్రోచర్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు ప్రతినెల రూ.2,500, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, రూ.50కే పెట్రోల్, దళితులకు రూ.12.50 లక్షలు, ఇంటి నిర్మాణం కోసం రూ.6 లక్షలు వంటి వాటితోపాటు అనేక సంక్షేమ పథకాల అమలుకు పార్టీ అధినాయకత్వం రూపకల్పన చేసిందని వివరించారు. కార్యక్రమంలో పులి సైదులు, పాయం స్వాతి, కల్తి పద్మ, పాయం లలిత, తాటి చుక్కమ్మ, పాయం కృష్ణప్రసాద్, మండల రాము, పూనెం సురేందర్, నాయకులు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, ముక్తి కృష్ణ, భిక్షం పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే..

పాల్వంచరూరల్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని మొండికట్ట గ్రామంలో సోమవారం గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడారు. ప్రజా సమస్యలను పట్టించుకోని కేసీఆర్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నూకల రంగారావు, కట్టా సోమయ్య, చారి, గుండా శ్రీనివాసరావు, వీరయ్యచౌదరి పాల్గొన్నారు.